# అవసరాల రామకృష్ణారావు

# ఎంత కురుపుకి అంత సలుపు

'ఈ జెయిలరుగాడికి ఎలా బుద్ధి చెప్పా...?'

అని బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాడు, మినిస్టరు బసివిరెడ్డి.

"ఈ మంత్రిగాడికి ఎలా గడ్డి పెట్ట...?" అని గింజుకు చస్తున్నాడు జెయిలర్ అంజి నాయుడు.

* * *

అవి ఎమర్జన్సీ రోజులు. అదొక సబ్ జెయిలు.

తెల్లవారుజామున ఒంటి గంటా పదు గంటల మధ్య జరిగిన ఆనాటి పదవీ ...లీ మహోత్సవంలో ఓ భాగంగా బసిరెడ్డి అక్కడ చేర్చబడ్డాడు. అది చెరసా... అంతఃపుర అర. అయినా మనిషికి తృప్తి నిచ్చేది, బసివిరెడ్డి దృష్టిలో అక్కడ ఏ... మనకంటె బలవంతులమీద ఎలా దెబ్బ తియ్యలేము, కిందవాళ్ళనేనా కాలు తినకపోతే యెందుకీ వెధవ బతుకు? ఉగ్గుపాలతో అతనికి అబ్బిన విద్యే.

ఆ చిన్నతనపు రోజుల్లో ఏం జరిగేది:

ఎందుకో అందుకు వున్నట్టుండి వ... అమ్మ నాన్నని దుమ్మెత్తి పోసేది.

నాన్న పెద్దక్కమీద విరుచుకుపడేవా...

పెద్దక్క అన్నయ్య చెవి నులిమేది.

అన్నయ్య అకారణంగా తన గు... గుయ్‌మనిపించేవాడు.

తను?

ఏ కుక్కమీదకో గురి చూసి రా... విసిరేవాడు.

అది పిల్లిమీదికి దుమికేది.

పిల్లి ఏ తొండనో తరిమేది.

తొండముండ ఏ ఈగనో పట్టుకునేది.

ఇలా ఎంతయినా చెప్పొచ్చు. ఈ 'నిత్య చైతన్యధారకి' అంతెక్కడ? అనుకున్నా... బసివిరెడ్డి.

మంత్రిపదవి అంటే మాటలా?

నెల నెలా తిరుపతి వెళ్ళి నీలాలు సమర్పించి రాక తప్పదుగదా! అదేం తక్కువ త్యాగమా? అన్నిసార్లు అంత మంట భరిస్తున్నాడే, ఇదంతా ప్రజలకి సరఫరాచేసి దైవ రుణం తీర్చుకోవద్దూ!

బసివిరెడ్డి అలవాటు పడింది కర్రపెత్తనానికి. ఎక్కడైనా అతను కోరుకునేది ఎదుటివాడిమీద కళ్ళెర్ర 'చెయ్యడం' అనే వరం. ఈ దేశపు ప్రజలు కళ్ళెదురుగా వున్నదాన్ని గుర్తించరు, గౌరవించరు. వీరి సర్వసంస్కృతికీ అదృశ్యశక్తి అనేదే ఆరంభం, ఆధారం. అందుకని తన్నెందుకు యెరెస్టు చేశారో అని యెప్పుడూ ఆలోచించలేదు బసివిరెడ్డి. ఈ ప్రజలు తనని ఎందుకు యెన్నుకున్నారో ఆనాడు తెలిసి చచ్చింది గనకనా? అందుకు కాదు, తన ఏడుపు. గట్టిగా దెబ్బలాడదామంటే ఓ మనిషి లేక పోతే యింక్లేం చూసుకు బతకడం ఈ దిక్కుమాలిన జెయిల్లో! ఎలాతీరేనుఈ దుఃఖం!

ఇక ఏ సదుపాయం వుంటే ఏం లాభం ఈ లోటు తీరకపోయాక!

ఈ 'జెయిలు రికార్డు' అనేది ఊరికే పోదని బసివిరెడ్డికి స్పష్టంగా తెలుసు. చాలామంది దేశనాయకులకు ఈ జెయిలు వాళ్ళకే తెలియని యెన్నో యోగ్యతాపత్రాలు పంచిపెట్టి, ఆ పెట్టుబడితో రాజకీయ వ్యాపారస్థులుగా తీర్చిదిద్దిన మాయా మహాలు. ప్రభుత్వం మీద అతనికి కోపం లేదు. అసలే యెవరిమీదా కోపం చూపించకుండా రోజులు యెలా గడపడమా అనేదే అతని ప్రస్తుత సమస్య. ఓసారి అన్నం తెచ్చిన వార్డరుమీద ఏదో వంకపెట్టి రంకె వేశాడు. వాడు ఆ వుప్పు అంజినాయుడికి అందించాడు.

జెయిలరు అంజినాయుడికి పాపం బొత్తిగా పెద్ద మనిషని పేరు. తీరా పేరు వచ్చేకాక ఆ మేరకి త్యాగం చెయ్యక తప్పదు గదా, ప్రజా ప్రభుత్వం అన్న తర్వాత! తను వేరూ ఖైదీలు వేరూ అనుకోడం అతనికెలా కుదురుతుంది? ఇంట్లో ప్రతి పనీ వాళ్ళచేతే ఎంతో సమదృష్టితో సంతుష్టితో చేయించుకుంటాడు. వాళ్ళకి సప్లయి అయినట్టు లెక్కలోకి ఎక్కిన బియ్యం, పప్పూ, నూనె, బట్టా, పంచదారా, కిరసనాయిలూ ఇలా ప్రతిసరుకూ దొంగలూ దొరా అనే భేదం లేకుండా విశాల దృష్టితో వాళ్ళతో పంచుకుంటాడు.

తనుమాత్రం ఇలా చల్లగా ఎదుటివారి కాలం చెల్లగా గడుపుతున్న అంజినాయుడికి బసివిరెడ్డి పొగరుమోతుతనం ఒళ్ళు మండించింది. వార్డరు అలా చెప్పగానే ఓ దులుపు దులిపేడు.

"చూడు మంత్రిబాబూ.... ఇది నీ సొంత యిల్లుకాదు. ఈ కుర్రాడు నీ సొంతబావమరిది కాడు. కొంచెం సొంత గొంతుక తగ్గించుకో మరి. సొరకాయలా ఎగిరిపోగలవు.... ఈ ఎమర్జన్సీలో మా పవర్స్ నువ్వు వినలేదు కాబోలు మరి...."

బసివిరెడ్డి కుత కుత వుడికిపోయాడు.

"మినిస్టర్ అనేవాడు కాల్ బుక్ చేస్తే చాలు కాలవ వాడ్డుకి పరిగెత్తే ఆఫీసరు ముసాఫిర్లు, వీళ్ళా నన్ను మందలించడం!"

"కబురందకుండానే కైమాచేసి పారేస్తున్నారు ఖైదీగాళ్ళని. ఇంకా ఎందుకో చచ్చి నాడికీ తుళ్ళిపాటు!"

అంజినాయుడు బుస బుస పొంగిపోయాడు. అంతలో టక్కున అతనికో ఆలోచన వచ్చింది. సాలుకి మూడు పంటలు పండే ఓ ఏభై ఎకరాల పొలం తను చేరెయ్యలేక పోలేదు గాని ఈ రోజుల్లో అది ఏ మూల? ఉద్యోగం ఉండగానే ఊరు కొల్లగొట్టాలి. హైదరాబాదులాంటి సిటీలో ఓ రెండు సొంత సినిమా హాల్సయినా లేపందే ఈ గడ్డుకాలంలో ఏం వెళతాయి నోట్లోకి నాలుగు వేళ్ళూ! ఏ మెట్టు ఎక్కాలన్నా యెమర్జన్సీయే దిక్కు. ఇది ఉండగానే ప్రమోషన్ మీద ట్రాన్స్‌ఫర్ కొట్టెయ్యాలి. ఈ మంత్రిగాడిమీదే ఏదో మంత్రం వేసి దాన్ని సాధించాలి.

అతని మనసులోది కనిపెట్టినట్టు బసివిరెడ్డి అడిగాడు:

"ఒక్క చిన్న రిక్వెస్టు సార్!"

విన్నట్టు నటిస్తూ చెవి అటు పారేశాడు అంజినాయుడు.

"లోపల కూడుంటే బొత్తిగా తోచడం లేదండీ.... ఎక్సర్‌సైజులేక తిన్నది అరిగి

చావడం లేదు."

"అయితే?" అన్నట్టు కోపంగా చ ాడు.

"ఓ గంట రోజూ గార్డెనింగ్ ుకో నివ్వండి. ప్లీజ్ చుట్టూ బార్బ్డ్ వైరు ండనే వుందికదా.... నే నెక్కడికి పారిపోగల ?"

"బి ఇన్ యువర్ లిమిట్స్" ంటూ టక టక నడచి వెళ్ళిపోయాడు అంజిన ుడు కోపంగా. వారం పది రోజులు బతిమ ంచు కొని అప్లికేషను పెట్టుకోడానికి అ మతి ప్రసాదించాడు. మరో పదిరోజుల అతి కష్టంమీద పెర్మిషన్ పుట్టించినట్టు నటి ాడు.

మర్నాటిమంచి మంత్రిగారు తులు శ్రమ్వతం ప్రారంభించారు. ఆ ్యలో దేశానికి వారు ఆదర్శప్రాయులు కదా!

అతను తోట పని చేస్తున్నం ూ తుపాకీతో గార్డు కాపలా వుం ానికి ఏర్పాటు జరిగింది.

పక్కని గార్డు ముండాకొడుకు; పైకి ఒత్తుకోడానికి కూడా వీలుకాని గ్ర వార ముహూర్తం. మౌనంగానే మనిషన్న ప్రతి ఒక్కరినీ మనసుదీరా శపిస్తూ, తో పని చేస్తున్నంతసేపూ యెంతోకొంత ిలీఫ్ పొందేవాడతను.

బసివిరెడ్డి కేసు హిస్టరీ జాగ్రత్తగ పరి శీలించాడు అంజినాయుడు. అలా ఖ ఖద్ద రులో కవలడుతున్నాడనా, అమ్మో, శుద్ధ పిన్నరు! పెడి పార్టీ, కేంద్రానికి పక లో బుల్లెట్ట. ఇలాంటివాణ్ని హింసించినట్టు రుజువు వుంచుకుంటే తనకెంత లాభం!

అంజినాయుడు యింక ఆలశ్యం చెయ్య లేదు. చెయ్యి తిరిగిన ఫోటోగ్రాఫర్ని ఒకణ్ణి వెంటనే పిలిపించాడు. బసివిరెడ్డి ట పని చేస్తుండగా అరడజను భంగిమల్లో ఫోటోలు తీయించాడు.

"నాకూ ఓ రెండు కాపీలు పారేయిం చండి" అని అతను అడిగితే యిచ్చాడు. ఇస్తూ నవ్వుకున్నాడు. 'కేంద్రంలో వున్న పార్టీ ఎలాగా కంటిన్యూ కాక తప్పదు. ఇంక ఇలాంటి రాజకీయ ఖైదీలకు విముదల అనేది యింకో జన్మలోనే. వెర్రి సుగని పాపం ఫోటోలయినా చూసుకుని ఆందాకా మురిసిపోనియ్యి. ఇంత పలుకుబడి వున్న నాయకుడిచేత పని చేయించిన కీర్తి నాది కాక మరెవరిది? ఎంత చెప్పినా మొండికేశా డనీ, పక్కన మనిషిని పెట్టి బెదిరించి చేయించాననీ వాడూ, గార్డుగాడూ, నేనూ వున్న ఫోటో చూపెడతాను. ప్రమోషన్ ఖాయం కాదా మరి?'

అంజినాయుడి ఆశ ఏమయిందోగాని శ్వాస మాత్రం ఆగిపోయే స్థితికి చేరుకుంది.

ఎమర్జన్సీ తెర ఎత్తేశారు.

ఎన్నికల నాటకం ప్రారంభమైంది.

నారాయణాస్త్రం ముందు ఇంద్రజాలం ఓడిపోయింది. రాజకీయ రంగస్థలం మీదకి కొత్త వేషాల గుంపు దిగింది.

బసివిరెడ్డి యెన్నికల్లో గెలిచాడు.

మళ్ళీ పదవిని దక్కించుకున్నాడు. వడ్డీతో సహా ప్రజల్ని ముప్పుతిప్పలు పెడు తున్నాడు. ఎమర్జన్సీలో జరిగిన అత్యాచా రాల పేరిట ఎన్నెన్నో కమిటీలు వెలిశాయి. బసివిరెడ్డి అంజినాయుడి మీద ఫిర్యాదు చేశాడు. అతని కంప్లెయింటు యిది.

"ఏ క్లాసు జెయిలు అన్నారు. యెండు గడ్డి అయినా పెట్టేరు కారు. తనకెంతో జబ్బు చేసినా ఆలనా పాలనా లేదు సరికదా ఆ రోజుల్లోనే తుపాకీ గురిపెట్టి తన చేత వెట్టిచాకిరీ చేయించారు. ఇవిగో ఫోటోలు."

ప్రతీ పత్రికా యెంతో ఆసక్తితో అవి ప్రకటించింది.

అవి చూసి ఎందరో జాలిగుండెలవాళ్లు తెలివితప్పి పడిపోయారు. అలాంటివాళ్ళ లిస్టులో అంజినాయుడిది మొదటి స్థానం.

అతని ఆస్తి ప్రభుత్వం జప్తు చేసింది. అతన్ని సస్పెండు చేశారు. □

